ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 200 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 31 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# వరంగల్‌కు సీఎం రేవంత్

## ముంపు ప్రాంతాల్లో పర్యటన





**హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

మొంథా తుఫాన్ ఎఫెక్ట్ తో వరంగల్ నగరం నీట మునిగింది. చాలా కాలనీలు నిండా మునిగిపోయాయి. వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇప్పటికే అధికారులతో మాట్లాడిన సీఎం రేవంత్.. నేడు వరంగల్ కు వెళ్లనున్నారు. వరంగల్ లోని ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తారు. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేయబోతున్నారు. పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లు, రెస్క్యూ, ఎస్డీఆర్ ఎఫ్, ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు తీసుకుంటున్న చర్యలపై కూడా ఆరా తీయనున్నారు. వరంగల్, హన్మకొండ నగరాల్లో



తీసుకుంటున్న చర్యలపై కూడా ఆరా తీస్తారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. అది అయిపోగానే హెలికాప్టర్ ద్వారా వరంగల్ కు చేరుకుంటారు.
హన్మకొండలోని సమ్మయ్య నగర్ పూర్తిగా నీటిలోనే ఉంది. ఈ ఏరియాలో దాదాపు 4వేల ఇండ్లు నీట మునిగినట్టు తెలుస్తోంది. ఈ ఇండ్లలోని ప్రజలంతా బయటకు వచ్చి రోడ్ల మీద ఉన్నారు. తూములు సమయానికి తెరవకపోవడంతోనే నీటిలో తమ ఇండ్లు మునిగిపోయాయంటున్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీసే ఛాన్స్ ఉంది. పంట నష్టం వివరాలు, తెగిపోయిన రోడ్లు, తీసుకుంటున్న చర్యలు, విద్యుత్ సమస్యలు, తెగిపోయిన రోఎడ్లు, కుంటల గురించి కూడా పూర్తి సమాచారం తెలుసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంట నష్టపోయిన రైతులకు కీలక ప్రకటన చేస్తారనే ప్రచారం ఉంది.



# అజారుద్దీన్‌కు మంత్రి పదవి అభ్యంతరాలు

## ఈసీకి ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. మాజీ క్రికెటర్, కాంగ్రెస్ మాజీ ఎంపీ మహమ్మద్ అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తుండడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇది ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడమేనని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి గురువారం బీజేపీ ఫిర్యాదు చేసింది. అజారుద్దీన్ మంత్రి పదవి అంశంపై తెలంగాణ బీజేపీ బృందం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. సీఈవోతో జరిగిన భేటీలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, బీజేపీ లీగల్ టీం పాల్గొంది. నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. అయితే.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం ఓ వర్గం ఓటర్లను ప్రభావితం చేయడానికేనని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నియామకాన్ని ఉల్లంఘనగా పేర్కొంటూ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఈ అంశంపై బీఆర్కే భవన్ వద్ద మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. "మంత్రివర్గ విస్తరణకు ఎలక్షన్ కమిషన్ అనుమతి తీసుకోవాలి. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే పదవి కి పోటీ చేశారు. ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణ అంటే ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినట్లే. ఒక వర్గం ఓట్ల కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారు. ఆ వర్గం ప్రజలు ఇది గమనించాలి. కేవలం ఓట్ల కోసమే ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు మినిస్ట్రీ ఇస్తున్నారు. ఎన్నికల లబ్ధి కోసమే మంత్రి వర్గ

..మిగతా 2లో



# జూబ్లీహిల్స్‌లో మంత్రుల ప్రచారం

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటాపోటీ ప్రచారం

**హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా మంత్రులు ప్రచారం చేపట్టారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీ కృష్ణనగర్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు ఓ హోటల్‌లో దోసెలు వేసి సందడి చేశారు. ఇకపోతే బిఆర్ఎస్ కూడా ప్రచారం ఉధృతం చేసింది. మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి.. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని బోరబండ డివిజన్ ఇంచార్జ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు బోరబండ డివిజన్ బాబా సైలానీ నగర్‌లో మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా వారి కుమార్తెలు దీక్షిత, అక్షితలతో కలిసి కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్‌పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ ప్రజల్లోకి విజయ్

## పార్టీ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటున్న నేత

**కరూర్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

కరూర్ రోడ్‌షోలో 41 మంది దుర్మరణం సంఘటన తర్వాత పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న తమిళగ వెట్రి కళగం నేత విజయ్ మళ్ళీ పార్టీ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఇటీవల కరూర్ మృతుల కుటుంబ సభ్యులను మహాబలిపురం రిసార్ట్‌కు రప్పించి వారికి క్షమాపణ చెప్పి, గాయపడిన వారికి తలా రూ. 2లక్షలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన తర్వాతే ఆయన ధాన్యం కొనుగోలు వ్యవహారంపై డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ సుదీర్ఘ ప్రకటన చేశారు. బుధవారం సాయంత్రం పార్టీ సీనియర్ నేతలతో సమావేశమై 28 మంది సభ్యులతో

..మిగతా 2లో

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా
# జస్టిస్ సూర్యకాంత్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ విడుదల



**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం) :**

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నవంబర్ 24వ తేదీన జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న బీఆర్ గవాయ్ నవంబర్ 23వ తేదీన రిటైర్ కానున్నారు. అయితే సుప్రీంకోర్టులో జస్టిస్ సూర్యకాంత్ సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించాలంటూ కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు చేసిన కొన్ని గంటల్లోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్‌కు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన అధికారాలను వినియోగించి.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి నియమించారని తెలిపారు. 2025, నవంబర్ 24వ తేదీన భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బాధ్యతలు చేపట్టనున్న ఆయకు హృదయపూర్వక అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు తెలంగాణ
# కేబినేట్ విస్తరణ

### అజారుద్దీన్ కోసం ప్రత్యేకం
### రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు

2లో..

# హరీశ్ రావుకు కవిత పరామర్శ

### హరీశ్ తండ్రి మృతి పట్ల కుటుంబానికి సంతాపం
### అంత్యక్రియలకు గైర్హాజరు కావడంతో రేగిన ఊహాగానాలు
### గతంలో కాళేశ్వరంపై హరీశ్‌ను టార్గెట్ చేసిన కవిత

**హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి హరీశ్ రావును పరామర్శిం చారు. హరీశ్ రావు తండ్రి సత్యనారాయణరావు రెండు రోజుల క్రితం మరణించిన సంగతి తెలిసిందే. హరీశ్ ఇంటికి వెళ్లిన కవిత, ఆయన కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ

..మిగతా 2లో



# అజారుద్దీన్‌కు మంత్రి పదవి అభ్యంతరాలు

**మొదటి పేజీ తరువాయి...**

విస్తరణకు కాంగ్రెస్ పాల్పడుతోంది. సీఎం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించిన విషయంలో సంబంధిత అధికారులకు ఈసీ నోటీసులు ఇవ్వాలి" అని అన్నారు..

పాయల్ శంకర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ ఉల్లంఘించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోడ్ ఉండగా...ప్రకటన చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లే. ఎలక్షన్ కోడ్ ఉండగా అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం కోడ్ ఉల్లంఘించడమే. ఒక వర్గం ఓటర్లతో సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. ఇంకొక పది రోజులు ఆగితే మోడల్ కోడ్ కండక్ట్ ముగిసిపోతుంది కదా!. 20శాతం వర్గం మీద ఆధారపడి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను 80శాతం వర్గం ప్రజలు గమనిస్తున్నారు. జజూా మంత్రి వర్గ విస్తరణ ను ఆపాలని కోరాం. జూబ్లీహిల్స్ ప్రాంత ఓటర్లకు ప్రభావితం చేసే ఏ నిర్ణయం తీసుకోవద్దు అని అన్నారు.

**కేటీఆర్ ఏమన్నారంటే..**

మరోవైపు ఈ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



కల్వకుంట్ల తారకరామారావు కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమేనని అన్నారాయన.

ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తోంది. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తుంది. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతోంది. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనం. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని కేటీఆర్ అన్నారు. అయితే అజారుద్దీన్ వ్యవహారంపై ఈసీని ఆశ్రయించే అంశంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు.

మాజీ ఎంపీ, గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసిన అజారుద్దీన్.. ఈ ఉప ఎన్నిక బరిలో నిలబడతారనే ప్రచారం ఉధృతంగా సాగింది. అయితే అనూహ్యంగా ఆయన్ని గవర్నర్ కోటా ద్వారా మీాజని చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ క్రమంలో అజారుద్దీన్ నేడో, రేపో మంత్రిగా ప్రమాణం చేస్తారని ప్రచారం నడుస్తోంది. ప్రభుత్వ వర్గాల నుంచి దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఉంటే.. ఎలక్షన్ కోడ్ ఫిర్యాదు నేపథ్యంలో ఈ ప్రమాణ స్వీకారానికి ఈసీ అనుమతిస్తుందా? ఎలాంటి వివరణ ఇస్తుందో?? చూడాలి.




## నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

**అజారుద్దీన్ కోసం ప్రత్యేకం.. రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు**

**హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయ నున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటం అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం.




## చాబహార్ పోర్ట్.. భారత్‌కు ఊరట

**అమెరికా ఆంక్షల నుంచి మినహాయింపు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

ఇరాన్‌లోని చాబహార్ పోర్టు విషయంలో భారత్‌కు ఊరట లభించింది. వచ్చే ఏడాది ప్రారంభం వరకు అమెరికా ఆంక్షల నుంచి దీనికి మినహాయింపు దొరికింది. అమెరికా గతంలో ఇచ్చిన మినహాయింపునకు నేటితో గడువు ముగిసిన నేపథ్యంలో మళ్లీ ఈ గడువు పొడిగింపు వచ్చింది. దీంతో చాబహార్ పోర్ట్‌లోని షహీద్ బెహెస్తీ టెర్మినల్ అభివృద్ధి, నిర్వహణకు భారత్‌కు వీలు కలిగింది చాబహార్ పోర్టుపై ఆరు నెలల పాటు ఈ ఆంక్షల మినహాయింపు ఉందని భారత ప్రభుత్వం ధ్రువీకరించింది. మధ్య ఆసియా దేశాలతో భారత్ వాణిజ్యం నెరపడానికి చాబహార్ పోర్టు ప్రధాన మార్గంగా ఉంది. ఈ పోర్టు అభివృద్ధి, నిర్వహణలో భారత్‌దే కీలక పాత్ర. ఇప్పటికే న్యూదిల్లీ ఈ ప్రాజెక్టులో భారీగా పెట్టుబడులు పెట్టింది. కజఖిస్థాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిస్థాన్ వంటి దేశాలకు భారత్ ఇక్కడినుంచి సరకు రవాణా చేయవచ్చు. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా అఫ్గానిస్థాన్‌కు భారత్ అందించే ఆహార ధాన్యాలను కూడా ఈ మార్గంలోనే పంపిస్తున్నారు. ఇదిలాఉంటే.. ఈ ఓడరేవులో 10ఏళ్ల పాటు టెర్మినల్ నిర్వహణ కోసం గత ఏడాది భారత్–ఇరాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం తర్వాత భారత్‌కు అమెరికా హెచ్చరికలు చేసింది. "ఇరాన్‌పై అమెరికా కొన్ని ఆంక్షలు విధించింది. వాటి అమలు కొనసాగుతూనే ఉంటుంది. ఏ సంస్థ అయినా, దేశమైనా టెహ్రాన్‌తో వ్యాపార లావాదేవీలు జరిపితే.. వారు కూడా వాటి పరిధిలోకి వస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి" అని వ్యాఖ్యానించింది. ఆ ఒప్పందాన్ని సంకుచిత దృష్టితో చూడకూడదని అప్పట్లో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కౌంటర్ ఇచ్చారు.





## హరీశ్ రావుకు కవిత పరామర్శ

**మొదటి పేజీ తరువాయి...**

సానుభూతిని తెలియజేశారు. సత్యనారాయణరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి, కాసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అయితే, ఈ పరామర్శకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. సత్యనారాయణరావు అంత్యక్రియలకు కవిత హాజరుకాలేదు. దీంతో హరీశ్ తో ఆమెకు ఉన్న విభేదాల కారణంగానే రాలేదంటూ రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో, మూడు రోజుల తర్వాత కవిత స్వయంగా హరీశ్ ఇంటికి వెళ్లి పరామర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో కవిత... హరీశ్ పై తీవ్రమైన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై హరీశ్ నేరుగా స్పందించకపోయినా, తన ప్రస్థానం తెరిచిన పుస్తకం అంటూ పరోక్షంగా సమాధానమిచ్చారు. ఆ వివాదం తర్వాత హరీశ్ ఇంటికి కవిత వెళ్లడం ఇదే మొదటిసారి.

## మళ్లీ ప్రజల్లోకి విజయ్

**మొదటి పేజీ తరువాయి...**

కొత్త కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మళ్ళీ పార్టీ వ్యవహారాలను చురుకుగా సాగించాలని ఆయన నిర్ణయించారు. ఆ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ అధ్యక్షతన పనయూరులోని పార్టీ కార్యాలయంలో కొత్త కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నిర్మల్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ నిర్వాహక కమిటీ తొలిసమావేశం సాఫీగా సాగిందని, మళ్ళీ పార్టీ వ్యవహారాలను చురుకుగా కొనసాగించాలని పార్టీ నాయకులంతా సూచించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. కరూర్ దుర్ఘటన పార్టీ వ్యవహారాలను పూర్తిగా స్తంభింపజేసిందని, ఆ శోకం నుండి పూర్తిగా బయటపడి పార్టీ నాయకుడు విజయ్ మళ్ళీ చురుకుగా పార్టీపై దృష్టిసారిస్తున్నారన్నారు. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటారా? అని విలేఖరుల ప్రశ్నించగా, నెల రోజులకు ముందు పార్టీ ఏ స్థితిలో ఉండేదో ఆ స్థితిలోనే పార్టీ వ్యవహారాలు కొనసాగుతాయని ఆ పార్టీతో పొత్తు లేనట్లేనని సూచన ప్రాయంగా నిర్మల్‌కుమార్ తెలియజేశారు.



## 5 కి.మి మేర ఎలివేటెడ్ కారిడార్

**నిర్మాణ పనులు షురూ..**

**ఆ ఏరియాలో భారీగా ట్రాఫిక్ జామ్!**


**హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

ప్యారడైజ్ నుంచి డైరీ ఫార్మ్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమైంది. బాలంరాయి నుంచి డెయిరీఫామ్ వరకు 5.04 కిలోమీటర్ల మేర కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ వద్ద 600 మీటర్ల మేర సొరంగమార్గం నిర్మించనున్నారు. బేగంపేట్ ఎయిర్ పోర్ట్ రన్ వేకు ఎలాంటి ఆటంకం లేకుండా భారీ టన్నెల్ నిర్మాణం చేపడతారు. బోయిన్‌పల్లి జంక్షన్ వద్ద రెండు వైపులా 248 మీటర్ల నుంచి 475 మీటర్ల పొడవు, 8 మీటర్ల పొడవుతో ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేస్తారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా బలంరాయి వద్ద నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ప్యారడైజ్ నుంచి బేగంపేట్ ఎయిర్ పోర్టు వెనుక వైపు వరకు ట్రాఫిక్ మళ్ళింపు కొనసాగుతోంది. కొంపల్లి నుంచి నగరానికి వస్తున్న వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ముందస్తు ప్రకటనలు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసు

**చిన్న అప్పన్న రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు**

**తిరుమల, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**



తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు కీలక మలుపు తిరిగింది. కల్తీ నెయ్యి సరఫరా వెనుక భారీ కుట్ర ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సన్నిహితుడు చిన్నఅప్పన్న అరెస్టుతో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అప్పన్న రిమాండ్ రిపోర్టులో కుట్ర కోణాలను సిట్ ప్రస్తావించింది. 2022 తితిదే కొనుగోళ్ల విభాగం జీఎంను అప్పన్న సంప్రదించారు. నెయ్యి సరఫరా చేసే భోలేబాబా డెయిరీ యాజమాన్యానికి ఫోన్ చేశారు. ప్రతి కిలో నెయ్యిపై రూ.25 కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు భోలేబాబా డెయిరీ యాజమాన్యం నిరాకరించింది. దీంతో ఆ డెయిరీపై అనర్హత వేటు వేసేలా చిన్నఅప్పన్న కుట్రకు తెరలేపారు. డెయిరీని తనిఖీ చేయాలంటూ తితిదే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. డెయిరీపై అనర్హతవేటు వేసేలా అజ్ఞాతవ్యక్తులతో పిటిషన్లు వేయించారు. చిన్నఅప్పన్న కుట్రతో బోలేబాబా డెయిరీ నుంచి నెయ్యి సేకరణను తితిదే నిలిపివేసింది. ఆ స్థానంలో ప్రీమియర్ అగ్రిఫుడ్స్ సంస్థ ప్రవేశించి.. రూ.138 ఎక్కువ కోట్ చేసింది. పోటీ లేకపోవడంతో కాంట్రాక్టు దక్కించుకుంది. కల్తీ నెయ్యి కేసులో అప్పన్నను 24వ నిందితుడిగా చేర్చింది.

# బిజెపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

**దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజ్జాదన్న భట్టి**

**బిజెపి విమర్శలను కొట్టి పారేసిన పిసిసి చీఫ్**

**హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం)**

మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి. కానీ.. మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ రాయడం దురదృష్టకరం అంటూ విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని గెలిపించడంలో భాగంగానే భాజపా నేతలు లేఖ రాశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు భారాస సహకరించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాజపా ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టింది. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందన్నారు. మైనార్టీలకు బిజెపి వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.నాడు భారత క్రికెట్ జట్టుకు అజారుద్దీన్ సేవలందించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకోవాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మైనార్టీకి అవకాశమిస్తే అడ్డుతగిలేలా విషం వెళ్లగక్కుతున్నారు. ఈసీ వద్ద ఆపాలని భాజపా నేతలు ప్రయత్నిస్తున్నారు. గొప్ప క్రీడాకారుడికి మంత్రివర్గంలో అవకాశం వస్తుంటే అనైతికంగా అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. మైనార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో కేబినెట్‌లో అవకాశం ఆలస్యమైంది. అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా మైనార్టీలకు సంక్షేమానికి పాటుపడుతున్నాం. భాజపా ద్వంద్వ వైఖరిని ప్రజలు తెలుసుకోవాలి. ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. రాజస్థాన్‌లో ఉపఎన్నిక వేళ భాజపా అభ్యర్థిని మంత్రిగా చేశారు. భాజపాకు రాజస్థాన్‌లో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఉంటుందా అని పిసిసి చీఫ్ ప్రశ్నించారు. అజారుద్దిన్‌ను కేబినేట్‌లోకి తీసుకుంటే బిజెపికి వచ్చిన నొప్పి ఏంటని మంత్రి పొన్నం అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లవి ద్వంద్వ నీతి అని ఎద్దేవాచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు పాయల్ శంకర్.

# తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో సీఎం, వీడియో కాన్ఫరెన్స్

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రభాత ఉదయం) తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీ లో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ వేముల శ్రీనివాసులు, డీజీపీ శివధర్ రెడ్డి, ఎచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి ఎండీ అశోక్ రెడ్డి పాల్గొనగా, కలెక్టరెట్ లోని వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఆర్డీవో లు, వ్యవసాయ, విద్యుత్, సివిల్ సప్లై తదితర శాఖ లకు చెందిన అధికారులు ఈ వీసీ కి హాజరయ్యారు. ఈ వీసీ లో సీఎం మాట్లాడుతూ, నేడు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తామని, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నిన్నటి వరంగల్ పర్యటన వాయిదా వేసుకున్నమన్నారు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలని, ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉ ందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నరు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ఇది వరి కోతల కాలం, అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలన్నారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలనువినియోగించుకోవాలన్నారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని, అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని, ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ, లోతట్టు ప్రాంతాల వద్ద అధికారులు అలర్ట్ గా ఉండాలని, మున్సిపాలిటీ పరిధి లో కూడా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉ ండాలని... ఇళ్లల్లోకి నీరు రాకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. లో లెవల్ కాజ్ వే ల వద్ద ప్రజలు ప్రయాణం చేయకుండా చూడాలన్నారు. వర్ష ప్రభావం వల్ల కలిగిన నష్టాలను వివిధ శాఖల అధికారులు క్షుణ్ణం గా క్షేత్ర స్థాయి పరిశీలనలు జరిపి వెంటనే నివేదికలను సమర్పించాలన్నారు.



సీఎం, మంత్రుల విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు


ఐకేపీ సెంటర్‌లో తడిసిన ధాన్యన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# రైతులు అధైర్య పడొద్దు

### క్షేత్ర స్థాయి లో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రభాత ఉదయం)జిల్లా లో అకాల వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు , అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, జిల్లాలో ఎలాంటి నష్టాలు వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. రఘునాథ్ పల్లి జాతీయ రహదారి ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం పరిశీలించి, నీటి వరద నివారణకు తీసుకోవాలిసిన చర్యలను అధికారులకు తెలిపారు. అనంతరం నిడి గొండ గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, రైతులు అధైర్య పడవద్దని తెలిపారు. తేమ వచ్చిన ధాన్యాన్ని వెంటనే నిర్వాహకులు కొనుగోలు చేయాలనీ, వాతావరణ దృష్ట్యా....రైతులు కూడా తేమ శాతం వచ్చాక నే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలాన్నారు. కొద్దిగా తడిసిన ధాన్యం అరబెట్టుకునేందుకు టార్పాలిన్ లను రైతులకు ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో వెస్ట్ జోన్ డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఆర్థివో గోపి రామ్, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు


వరద ముంపు ప్రాంతాలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

## భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గంలో పర్యటించిన పాలకుర్తి ఎమ్మెల్యే

### ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే అధికారులకు ఆదేశాలు.

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రభాత ఉదయం)ముంథా తుఫాన్ ప్రభావంతో జనగామ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండగా పాలకుర్తి నియోజకవర్గంలో పలు గ్రామాలు జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్వయంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గురువారం పాలకుర్తి మండలంలోని విసునూరు గ్రామానికి వెళ్లి అక్కడి ఎస్సి కాలనీలో వర్షపు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే అధికారులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. కాలనీలోని ప్రతి ఇంటిని పరిశీలించి ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకున్నారు. గ్రామస్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే వర్షం కారణంగా ఇళ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు తక్షణ సహాయం అందించేందుకు అధికారులను ఆదేశించారు. శానిటేషన్, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రతి చోట నేను స్వయంగా పర్యటించి పరిస్థితి తెలుసుకుంటనన్నారు.. వర్షాలు తగ్గే వరకు అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సహాయం అందించాలన్నారు. ఏ ఒక్క కుటుంబం నిరాశ్రయంగా ఉ ండకూడదని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి త్వరలో రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు నాకు ముఖ్యమైనవి. ఎక్కడైనా నీరు చేరిన లేదా ఇల్లు దెబ్బతిన్న పరిస్థితులు ఉంటే వెంటనే మండల అధికారులకు తెలియజేయాలని, ప్రభుత్వం ప్రజలతో ఉంది. వర్షాల వల్ల ఎవరూ ఆందోళన పడొద్దని. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కోసం నేను కట్టుబడి ఉన్నాను అని తెలిపారు.



## నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రభాత ఉదయం)గద్వాలలో రూ.33.02 కోట్ల నిధులతో నిర్మించిన నర్సింగ్ కళాశాల, వసతి గృహ భవనాల మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నర్సింగ్ కళాశాలతో పాటు, మెడికల్ కళాశాల విద్యార్థుల వసతిగృహ ఏర్పాట్ల పనులు, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ నెలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చేతులమీదుగా నర్సింగ్ కళాశాల, వసతి గృహ భవనాల ప్రారంభోత్సవం తో పాటు రూ .130 కోట్ల నిధుల అంచనా తో మెడికల్ కళాశాల, వసతి గృహ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థినిలు ఉండే వసతి గృహంలో ఇంకా అవసరమైన మౌలిక వసతులు ఏమైనా ఉంటే వారంలోగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. మెడికల్ కళాశాల సమీపంలోనే నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవన పనులు కూడా వేగవంతం చేయాలని, త్వరలోనే తాను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానన్నారు. నర్సింగ్ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, ఇతర పనులు చేసేందుకు ప్రతిపాదనలు పంపిస్తే అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. ఈ సమావేశంలో టీజీఎంఎస్ ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, డిప్యూటీ ఈఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కవిత, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం లోఝాన్సీ రాజేందర్ రెడ్డి

## మంత్రులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి..


జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ ఉ పఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వేడి పెరిగింది. పార్టీ అభ్యర్థి విజయంకోసం రాష్ట్ర నాయకత్వం తహతహలాడుతోంది. ఈ క్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , ఇతర ఎమ్మెల్యేలతో కలిసి సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్, బోరాబండ, యూసూఫ్‌గూడ ప్రాంతాల్లో జరిగిన ఈ ప్రచారంలో నేతలు ప్రజలను నేరుగా కలసి, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. మహిళలు, యువత, ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో ముందుకు వచ్చి నేతలను ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తోందని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక ప్రతి కుటుంబం మార్పు చూసిందని. ఈ అభివృద్ధి కొనసాగాలంటే జూబ్లీహిల్స్ ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని, మన పార్టీ సామాన్యుడి పక్షం, ప్రతి వర్గానికి హక్కులు, అవకాశాలు ఇవ్వడమే మా లక్ష్యం.” అని తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

## ఉపాధ్యాయులుకు 28 నెలలుగా రావాల్సిన పీఆర్సీని ప్రభుత్వం ఇవ్వాలి

బుద్వేల్, అక్టోబరు 30 (ప్రభాత ఉదయం) 2023 జూలై నుంచి ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ ని ఇవ్వాలని, లేని పక్షంలో డిసెంబరు 9 తర్వాత ప్రత్యక్ష కార్యచరణ కు దిగుతామని ఉ పాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయు టీఎస్) రంగారెడ్డి జిల్లా సర్వ సభ్య సమావేశం బుధవారం రాత్రి కాటేదాన్ అమ్మ గార్డెన్ లో జరిగింది. పీఆర్టీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేం దర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె క్రిష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు పి రాఘవేందర్ ల అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు టెట్ నిబంధనను తొలగించి సీనియర్ ఉ పాధ్యాయులను భయాందోళనలకు దూరం చేయాలన్నారు. పెండింగ్ బిల్లులన్ని తక్షణమే చెల్లించాలన్నారు. ఫెన్షన్ దారులకు సంబందించిన అన్ని బిల్లులను కూడా చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ముందుండి పరిష్కరించే సంఘం పీఆర్టీయు టీఎస్ అని ఉ పాధ్యాయులందరు సంఘంలో చేరి మద్దతు తెలుపాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర. రంగారెడ్డి జిల్లాల నాయకులు సుంకరి భిక్షం గౌడ్, బి.జగన్ మోహన్ గుప్తా, పి.వెంకట్ రెడ్డి , ఎస్ శ్రీనివాస్ రెడ్డి, రామేశ్వర్ గౌడ్, సుశీల, కరుణ, పద్మ, సుదర్శన్, శ్రీనివాస్ సాగర్, మాణిక్యంరెడ్డి, భూక్యా శ్రీనివాస్, కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తాడు:

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం) సి ఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తమ మద్దతు తెలియజేస్తున్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మహిళలు, యువకుల మద్దతు కాంగ్రెస్ కి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రమేష్ గురువారం వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు దోచుకు తిన్నారని విమర్శించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని నిర్ణయించుకున్నారన్నారు. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.




## ఆన్ జాబ్ ట్రైనింగ్ సెంటర్స్‌ను తనిఖీ చేసిన డిఐఈఓ

గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం) ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాల్ ఒకేషనల్ ఎమ్మెల్టి , ఎం పి హెచ్ డబ్ల్యు విద్యార్థులు సెప్టెంబర్ , అక్టోబర్ మాసాలలో గద్వాల్ పట్టణంలోని వివిధ హాస్పిటల్ , డయాగ్నస్టిక్ సెంటర్లలో ఆన్ జాబ్ ట్రైనింగ్ వెళ్లడం జరిగింది ఇట్టి ఆన్ జాబ్ ట్రైనింగ్ సెంటర్స్ ను జోగులాంబ గద్వాల్ డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ జి వీరన్న సార్ తో పాటు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది విద్యార్థులు హాస్పిటల్లో ట్రైనింగ్ ఎలా నేర్చుకున్నారో ల్యాబ్ టెస్టులు , ట్రీట్మెంట్ ఎలా నేర్చుకున్నారో విద్యార్థులను అడగడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి వీరన్న ఒకేషనల్ అధ్యాపకులు శిరీష వీరేశం సుజాత పాల్గొన్నారు.

## కోళ్ల పందెం స్థావరంపై పోలీసులు దాడి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రభాత ఉదయం) కోళ్ల పందెం స్థావరంపై మెరుపు దాడి చేసి, 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు గట్టు ఎస్ఐ కేటి మల్లేష్ గురువారం తెలిపారు. గట్టు ఎస్ఐ కేటిమల్లేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గట్టు మండలం తప్పెట్లమొర్సు గ్రామ శివారులో కోళ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిందని చెప్పారు. గట్టు ఎస్ఐ కేటిమల్లేష్ ఆద్వర్యంలో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించగా 12మందిని కోళ్ల పందెం రాయుళ్లను అదుపు లోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.10,900నగదు, 6 కోళ్లు, 9 సెల్ ఫోన్ నంబర్ లు, 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది

## విద్యావంతుడు, సేవ కార్యకమాలతో ప్రజలకు చేరువైన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్:టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా నవీన్ యాదవ్ తో కలిసి ఎర్రగడ్డ డివిజన్ లోని ఆనంద్ నగర్, బంజారా నగర్, ప్రేమ్ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, జామియా మసీద్, నూర్ మసీద్, న్యూస్ సుల్తాన్ నగర్, నేతాజీ నగర్, రాజీవ్ నగర్ పార్క్ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డా. ఆర్ భూపతి రెడ్డి, తూడి మేఘా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, డా. రాజేష్ రెడ్డి, గణేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఇన్ ఛార్జ్ చైర్మన్లు ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి, చైర్మన్ వరంగల్ కూడా, గుత్తా అమిత్ రెడ్డి, చైర్మన్ తెలంగాణ విజయ డెయిరీ డెవలప్మెంట్, తహర్ బిన్ హమ్దాన్ చైర్మన్ ఉర్దూ అకాడమీ కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వారి బృందంతో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే. ఆయన యువ నాయకుడు, విద్యావంతుడు, సేవ కార్యకమాలతో ప్రజలకు చేరువైన వ్యక్తి. అందువల్ల ప్రతి ఓటరును కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేయమని, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మనవి చేస్తున్నాను అని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, సుంకన్న, శేఖర్ గజానంద్, రాము గౌడ్, అహమద్, హర్షద్ సోను, జెల్ల శివ, సతీష్ రెడ్డి, అరుణ్ గౌడ్, రాము, పల్లపు వేణు, జాకిర్ పాషా, సురేందర్, కృష్ణ మూర్తి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని నినాదాలతో జోష్ నింపారు.



# హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల వార్షిక ఫీజు చెల్లింపు

మొయినాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం) హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు వార్షిక ఫీజు చెల్లించారు. మొయినాబాద్ మండల పరిధిలోని అందాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 మంది పదోవ తరగతి విద్యార్థులకు 3375 రూపాయల వార్షిక ఫీజు బి.సుచిత్ర విద్యుత్ శాఖ వారి సహకారంతో 2025-26 విద్యా సంవత్సరానికి వార్షిక ఫీజు చెల్లించారని ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో పని చేస్తున్న ముగ్గురు దాతలు సామాజిక బాధ్యతగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కొన్ని సంవత్సరాల నుంచి విద్యార్థులకు పుస్తకాలు వార్షిక ఫీజు తోపాటు పరీక్ష సామాగ్రిని ప్రతి సంవత్సరం విద్యార్థులకు సమకూరుస్తున్నారని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు, ట్రస్టు తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ మూడే లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయులు కల్పన, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు



సావనీర్ ను ఆవిష్కరిస్తున్న అధికారులు



సమావేశంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

బుద్వేల్, అక్టోబరు 30 (ప్రభాత ఉదయం) : ప్రభుత్వ ఖజాన కు గండిపడకుండ చూడటం, సం క్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు సరైన పద్ధతిలో అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని హైదరాబాద్ రూరల్ యూనిట్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో గురువారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ షికా గోయల్ ఆదేశానుసారం పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. దేశ భవిష్యత్తు ఈ నాటి యువ తరం. విద్యార్థుల మీద ఉందని, ప్రతి ఒక్కరు నీతి నిజాయితీతో పనిచేయడానికి ముందుకు రావాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ, అవినీతి కి దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అవినీతి రహిత సమాజం ఏర్పాటు లో విద్యార్థుల పాత్ర గొప్పదన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్ మాట్లాడుతూ, విద్యార్థులు, ఉద్యోగులు అవినీతికి దూరంగా ఉండాలన్నారు. అవినీతి రహిత సమాజ స్థాపన ద్వారా నే దేశ అభివృద్ధి సాధ్యపడుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.రామిరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాచకొండ మల్కాజిగిరి డిసిపి పద్మజా రెడ్డి

# పోలీస్ అమరవీరుల త్యాగాలు వృధా కావు: డీసీపీ పద్మజా రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) అక్టోబర్ 30 ( ప్రభాత ఉదయం) పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి జ్ఞాపకార్థం గురువారం ఉదయం రాచకొండ మల్కాజిగిరి డీసీపీ ఆద్వర్యంలో నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల విఎన్ఆర్ గార్డెన్ మల్లాపూర్ లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగం వృధా కాదని అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛందంగా ఘట్కేసర్ మైనార్టీ యువకులు రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ డిసిపి పద్మజ, ఏసిపి చక్రపాణి, ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలస్వామి సబ్ ఇన్స్పెక్టర్ హీనా మేడ్చల్ నియోజకవర్గం మాజీ టి పి సి సి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఫారుక్, %శ్రీ%బొట్టు సురి, ఖమర్, విష్ణువర్ధన్, ఉస్మాన్, కలీం, ముజఫర్, జమీర్, మీర్ అబ్బాస్ ,పవన్ తో పాటు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలోని యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# కేటిదొడ్డి ఎస్ఐగా శ్రీనివాస్

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రభాత ఉదయం) గతంలో కేటిదొడ్డి ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కేటిదొడ్డి ఎస్ఐ బిజ్జు శ్రీనివాసులు పై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆయనను ఏఆర్ కు అటాచ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో మహబూబ్ నగర్ లో ఎస్ బి ఎస్ఐ గా పని చేస్తున్న శ్రీనివాస్ ను కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ చేశారు.**



# నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

బుద్వేల్, అక్టోబరు 30 (ప్రభాత ఉదయం) : ఈ నెల 31వ తేదీన ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో లో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ బి.క్రిష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్ పరిసర బస్ బిలు, కాలనీల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో నుంచి నడుస్తున్న బస్సు సర్వీసులు గురించి సూచనలు, సలహాలు అందజేయాలన్నారు. ఎలాంటి విన్న పాలు ఉన్న తెలియజేయాల్సి ఉంటుందన్నారు. అందుకోసం డిపో మేనేజర్ బి. క్రిష్ణారెడ్డి సెల్ 9959226135 నెంబర్ లో సంప్రదించాలన్నారు.



బి కృష్ణా రెడ్డి

# సిసి రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

కూకట్పల్లి,అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీ లో యాభై లక్షల రూపాయల అంచనాతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ రామ్ నరేష్ నగర్ కాలనీ రోడ్ నో 12 లో సీసీ రోడ్ నిర్మాణ పనులను దగ్గరుండి పరిశీలించడం జరిగిందని, ప్రజలు కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్, దేవి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ ఫ్లైఓవర్పై ఘోర ప్రమాదం

## ద్విచక్ర వాహనదారుడి తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి



కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రభాత ఉదయం) బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫ్లైఓవర్పై గురువారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం మైత్రివనం కాలనీ, ఓల్డ్ బోయిన్పల్లికి చెందిన విష్ణుమొలకల రోహన్ దేవ్ (21) తన ఏప్రిల్లా 660 స్పోర్ట్స్ బైక్పై (TG08L 0770) వేగంగా ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. అతి వేగం కారణంగా రోహన్ దేవ్ బైక్పై అదుపు కోల్పోయి బైక్ మొదట రోడ్డు డివైడర్ను ఢీకొని, అనంతరం ఎదురుగా పూల కుండీని బలంగా బలంగా ఢీకొట్టింది. ఈ తీవ్ర ప్రమాదంలో రోహన్ దేవ్ తలకు బలమైన గాయాలు కావడంతో ప్రమాద స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ పేర్కొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608